ChimataMusic.com

# కలనైనా.. క్షణమైనా.. మాయనిదే మనప్రేమ!!

**చిత్రం:** రాధాకళ్యాణం (1977)

**పాడినవారు:** S P బాలు, P సుశీల

**గీతరచయిత:** C నారాయణరెడ్డి

**సంగీతం:** K V మహదేవన్

---

**పల్లవి:**

కలనైనా.. క్షణమైనా..

మాయనిదే మన ప్రేమ.. మన ప్రేమ!!

కలాకలం.. కావ్యంలా..

నిలిచేదే మన ప్రేమ.. మన ప్రేమ!!

కలనైనా.. క్షణమైనా..

**చరణం 1:**

నీ కళ్ళలో తొంగిచూడనిదే నిదురేది ఆరేయి నా కళ్ళకు..

నీ కళ్ళలో తొంగిచూడనిదే నిదురేది ఆరేయి నా కళ్ళకు..

నీ పాట మనసార పాడనిదే నిలకడ ఏదీ నా మనసుకు

నీ పాట మనసార పాడనిదే నిలకడ ఏదీ నా మనసుకు..

ఊపిరిలో ఊపిరిలా.. ఒదిగేదే మనప్రేమ!!

కలనైనా.. క్షణమైనా..

## చరణం 2:

నా చెంపకు ఎంతటి ఉబలాటమో నీ చెంపతో చెలగాటమాడాలని..

నా చెంపకు ఎంతటి ఉబలాటమో నీ చెంపతో చెలగాటమాడాలని

నా పెదవికి ఎంతటి ఆరాటమో నీ పెదవిపై శుభలేఖ రాయాలని..

నా పెదవికి ఎంతటి ఆరాటమో నీ పెదవిపై శుభలేఖ రాయాలని..

కౌగిలిలో.. కౌగిలిలా..

కరిగేదే మనప్రేమ..

కలనైనా.. క్షణమైనా..

మాయనిదే మన ప్రేమ.. మన ప్రేమ!!

కలాకలం.. కావ్యంలా..

నిలిచేదే మన ప్రేమ.. మన ప్రేమ!!

కలనైనా.. క్షణమైనా..